# బదిలీతో కదిలిన సత్యం

పాతళ్లపల్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అక్రమించి బదిలీ అయ్యారని సోదరులంతా వొక టీపార్టీ యేర్పాటుచేశారు. ఈ యేర్పాటులో ప్రధాన భూమికలు శతభిషం, పూర్వాభాద్రలవే అవాలి. దానికి ప్రబలమైన కారణంకూడా లేకపోలేదు; అది వారి సంభాషణాక్రమంలో వెలువడుతూ వుంటుంది.

కొత్తవారు వచ్చేవరకూ వేచి వుండకుండా ఇప్పుడే ఛార్జి వప్పగించి నాలుగు రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలనుకున్నారు ప్రధానోపాధ్యాయులు కాశయ్యగారు.

అసిస్టెంటు హెడ్‌మాష్టరు, ముందు ఛార్జి వొప్పగింత చేసుకోవలసినవారూ అయిన చైనులుగారొక సందేహం వెలిబుచ్చడంతో స్టాఫులో దుమారం రేగింది.

అసలీ కార్యక్రమం ఇప్పుడే ప్రారంభం కావడంలోని అంతర్యం యేమిటో తెలుసుకోవాలనే తహతహ మిగతావారికి కల్గడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకనంటే దీనికంతకూ సంధాతలు, సంచాలకులు అయినవారుకూడా పై యిద్దరే అనే అనుమానం వారికున్నది.

ఎంతో సున్నితంగా మెలగిన వారికైనా వారలాటివారిని గ్రహించడం దుస్తరం. బాహ్యవేషాల పటాటోపం అనండి, ఆధ్యాత్మికచింతనలో వారికిగల అకుంఠిత దీక్షా ప్రభావం అనండి. ఏదో వొక శక్తి సంఘానికిగల పరిశీలనాశక్తులను దాటించి వారికి రక్షగా వుంటున్నది. అది యేదీ కాదు; అందరితో మంచిగావుండి అవసరం వొచ్చినప్పుడు సందూలు తడుముదామనే ఆషాఢభూతి తత్త్వం వారిలో గూడుకట్టుకొని వున్నదని వారికి సన్నిహితులైన కొందరు తీవ్రవాదులు నినదిస్తూవుండడం కూడా యీమధ్య పరిపాటైపోయింది.

అదనుకోసం అణగివున్నవారిలో కొందరు యీనాడే 'మాటల తూపుల మాటలు' విప్పుకొంటున్నారు.

వీరందరికీ అధినేతగా వుండవలసిన కాశయ్యగారిది అదొక విచిత్రమైన ప్రకృతి. వారి కళ్ళల్లో కురిసేది కరుణరసమో కార్పణ్యమో కనుగొనాలంటే యెవ్వరి తరమూ కాదు. వారసలు యెదటి వ్యక్తితో కళ్లు విప్పి మాట్లాడరు. పట్టు బిగించే పరిస్థితి వచ్చినా, వొళ్లు మరచిపోక విషయాంతరంలోకి మళ్ళించి, పెదవులపై పారాడే హాడి

## ఘట్టి కృష్ణమూర్తి

నవ్వుల పీలికలతో ఇట్టే సమాధినిష్ఠులు కాగలరు; లేదా, నిరంతరం వారికి హస్తభూషణమై వుండే భగవద్గీతను తెరచి "యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ" అని అవ్యాక్రాంత మనస్కులై ఆకాశం చుంబించే ఆధ్యాత్మిక వెల్లువలో తెప్పలా తేలిపోగలరు.

వారికా స్థితి రాకే రాకూడదు; వచ్చిందా యింక భూప్రజల భూషణ దూషణలతో నిమిత్తం లేదు. అవన్నీ అనిత్యమైన శరీరానికి మాత్రమే తాకుతయ్యని వారి ఆత్మవిశ్వాసం. ఏవైనా క్లిష్ట సమస్యలకు పరిష్కారం కావలసివచ్చినప్పుడు, డబ్బువిషయంలో లెక్కలు తేల్చవలసివచ్చినప్పుడు తరచుగా వారికిలాటి సమాధినిష్ఠ కలుగుతూ వుంటుంది.

మరి, వీరికి శతభిషం పూర్వాభాద్రలగారలకూ గల ఆంతర్యం యెక్కడ అంటే నలుగురియెదటా సమాధి కలిగించే సంగతులేవో గుర్తించి వాక్చక్యంతో దాటించుకుపోవడంలోనే అంటారు కొందరు మన సత్యపరిశీలనా నిష్ణాతులు.

అసలు కార్యక్రమం మొదలవాలి, ముందుగా మాట్లాడవలసినవారెవరు? ఒకరు పేరుపెట్టి నిర్దేశించకపోయినా ఆ వాక్కుస్థానాన్నిబట్టి శతభిషంగారికే సంక్రమించాలి న్యాయంగా. ఇదివరకు చాలా సభల కధ్యక్షత వహించి వాక్చమత్కృతికంటే మిన్నయైన అధికారపాటవంతో ప్రజానీకాన్ని ఉర్రూతలూగించిన వారికి, అయిదు పచ్చీల అసందర్భపు సభ్యత్వంగల యీ సమావేశాన్ని నిర్వహించుకురావడం వొక లెక్కలోది కాదు.

కుర్చీలోనించి లేచి గుండెలు సవరించుకుని, ఉత్తరీయం సారించుకుని సమగ్రమైన వాక్పటిమను కూడదీసుకుంటూ "సోదరులారా!" అన్నారు.

వారి యీ సంబోధన యెంత గంభీరంగా వున్నదంటే, తొలి మేఘపు తొలి గర్జనకు బెదరిన లేళ్ళ పదుపులా యీ సభ అంతా తనమీదకే చూపులు పరపివుంచాలన్నంత కృతంతంగా వున్నది. కాని అనుకున్నదానికి విపరీతం జరగడంలో శతభిషంగారి గొంతానికి దెబ్బ తగిలినట్లయింది—

అయినా తనంతటివాడు తనుగదా! అందరూ యిటు చూడడానికి బదులు వారిలో వారు ఏదో నిర్లక్ష్యంగా సంప్రదించుకోవడంలో మరొకమారు గొంతు సవరించుకొని, ద్విగుణీకృతమైన స్వరగాంభీర్యంతో తిరిగి అన్నారు. "సోదరులారా" అని.

అంతవరకూ అటు వేపుకే తలతిప్పి యేదో పట్టుదలగా వాదిస్తున్న పరశురామం ప్రతివచనం పలకటంతో అందరూ యిటు తిరిగి చూశారు.

ఉన్నవాడు ఉండలేక యిలా అన్నాడు పరశు. "ఆమాట వింటే నాకు మహా చెడ్డ కంపర మెత్తుకొస్తుంది సుమండీ! ఎవరో రాజకీయనాయకుడు ఎలక్షన్ ప్రచారం ప్రారంభించినట్టుగా వుంటుంది." అని— ఆమాట యెకాయెకి అనకుండా ప్రక్కవాళ్ళతో అన్నాడు. ఆయనా అందుకుని "ప్రస్తుతం మన వ్యవహారం అంతకంటే భిన్నంగా లేదుకదా" అనటం విన్నాడు శతభిషం. ఆగ్రహావేశాన్ని అణుచుకుని నుంచున్నందుకు లాంఛనంగా యేదో వొకటి చెప్పాలి కనక యిలా మొదలెట్టాడు—


కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుమ్
సుగంధ చర్మరక్షణ మలాము
సాంటలక్స్
దురద, గజ్జులు, కాళ్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజనగూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీవారి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు.
ఏజంట్లు: యునైటెడ్ కంపెనీ, 54, బందరువీధి, మద్రాసు-1 బ్రాంచి: గాంధీనగర్, విజయవాడ-2.

శతభిషం: ఈ సమావేశం యెందుకేర్పాటైనదో మీకు తెల్సు. గత అయిదారు సంవత్సరాలనించీ మన పాఠశాలను కడు సమర్థతతో నడిపించి, ఇంతటి వున్నతికి తెచ్చి, ఇప్పుడు కొన్ని ప్రత్యేక కారణాలవల్ల మరో గ్రామానికి బదిలీఅయి వెళ్లుతున్న హెడ్‌మాష్టరు కొళయ్యగారిని మన అందరి తరఫునా అభినందిస్తున్నాను. వారితో కలిసి పనిచేసే భాగ్యం కల్గినందుకు గర్విస్తున్నాను.

పూర్వాభాద్ర: శతభిషం గారన్న దానితో మనస్ఫూర్తిగా యేకీభవిస్తూ తిరిగి త్వరలోనే మన హెడ్‌మాష్టరుగా రిక్కడికి చేరుకోగలరని ఆశిస్తున్నాను.

పరశు: వెళ్ళుతున్నందుకు విచారంగానే వున్నది. అయినా తప్పని పరిస్థితి, ఏం జేస్తాం మరి?

గౌతమ: నాకూ చాలా విచారంగా వున్నమాట ఖాయం, కాని మన చేతుల్లో యేమీ లేదుగదా!

గోవిందం: ఉన్నంతలో యథాశక్తి అందరమూ కలిసివుండాలనిమాత్రమే నాకు తెల్సు. ఆపైన అంతా దైవాధీనం—

ఇంతవరకూ నిల్చునేవున్న శతభిషం గారు కొళయ్యగారి సరసనేవున్న కుర్చీలో కూర్చున్నారు.

మారీచ: అసలు నేనీ సందర్భంలో మాట్లాడా లనుకోవడంలేదు, ఉన్నవన్నీ పెద్దలే సెలవిచ్చేశారు గనక. కాని బాల్య చాపల్యం నన్ను ముందుకు నెట్టుతోంది. మీకందరికీ కోపంగా వుంటుందంటే మానేస్తాను.

శత: ఇంక చాల్లే వూరుకో!—అధికార కంఠంతోనూ, చొరవని పురస్కరించుకునీ అన్నాడు.

"అతి దూరుకొన్నానే నూరుకోలేను, అయ్యా! ఇప్పుడో కాసేపో ఆగి ఛార్జీ వొప్పగించుకోవాల్సిన వాణ్ణి నేను కనక కొన్ని ఆంతరంగిక విషయాలు అడక్క తప్పడంలేదు" అన్నారు చైనులుగారు పట్టుదలతో మొహం బిగించి. ఏదైనా వివాద గ్రస్తమైన విషయం వచ్చినప్పుడు వారి మొహం సహజంగానే రంగు ఫిరాయిస్తూ వుంటుంది!—

"మరి యిప్పుడు బహిరంగంగా యేకరువు పెట్టడంలో మీ వుద్దేశ్యం?" అంటూ బాధ్యతగల వ్యక్తిలా ప్రశ్నించాడు పూర్వాభాద్ర. మెడలోవున్న బిళ్ళమడత ఉత్తరీయం సవరించుకుంటూ కళ్లు పెద్దవి చేసి అందరివంకా కలయజూశాడు. చైనులుగా రిలా సమాధానం చెప్పారు—

చై: క్షమించాలి, సోదరు లనుకొన్నట్లు నాకేమీ దురుద్దేశంలేదు. తిరిగి మరొకరికి సమాధానం చెప్పవలసినవాణ్ణి కనక ఖచ్చితంగా తేల్చేసుకోవాలనుకుంటున్నాను. డబ్బుతో కూడిన వ్యవహారం గనుక యెవరు పైన వేసుకుంటారు?

శత: మీ నెత్తిన ఇప్పుడేవీ కొండంత బరువు పడలేదు దేనికి కంగారు?

చై: కొండలూ, బండలూ మోయగల తాహతులేదు కనకనే—

"నికరంగా వచ్చిన లాభమేమిటో లెక్క జెప్పమనండి!" అని వ్యవహారం తేల్చెయ్యాలనే ధోరణిలోనే అన్నాడు పరశు. కాని కట్టెలు యెగసనదోసినట్టయింది. ఎలాగో సర్దుకోవాలని పూర్వాభాద్ర అన్నాడు—

పూర్వా: వచ్చిన లాభానికీ ఖర్చుకీ సరే పోయింది. కాకపోతే ఇంకో యాభైయెదుం బాకలా మాత్రం బనూలు కావలసివున్నది. అది రాగానే స్కూలుకింద జమకట్టేయగల్ను. దీని కింత రభసచేసుకుని యిక్కణ్ణించి వెళ్ళబోయేవారిని యింత హైరాన పెట్టడ మెందుకూ? అంతగా అయితే ఆ యాభై నామీద పడేయండి!

గౌతమ: మీరు తగ్గండి మహాశయా! ఇది మన సొంత సొమ్మైతే యిష్టం వచ్చినట్టు సొసలాయించుకోవచ్చు. ఎవరి జేబూలో వున్నా యిద్దరూ కలిసి కాఫీ సేవించవచ్చు.

పరశు: అవును, ఇది సంస్థ తాలూకుది అందులోనూ పిల్లల పుస్తకాలకని బనూలు చేసి కంపెనీవా రిచ్చిన పర్సెంటేజిలో మిగిల్చింది. ఇందులో గారడీలు, బురిడీలు పనికిరావండి సార్!—రహస్యం బైట పెట్టానే ధీమా అతని మొహంపై ముద్ర వేసినట్టుగా కనబడింది—

చై: అందుకే నేనింత ఘట్టిగా అడగడం జరిగిం దనుకోండి! లెక్కలు తేలకుండా వాకిట్లోకి వెడితే కాకిని పొడిచినట్టు పొడుస్తారా, మరేమైనా వున్నదా? ఏం ఖర్చు వెలిగించామని రొమ్ము విరుచుకు చెప్పమంటారు?

శత: మీరు రొమ్ములు విరుచుకోనవసరం లేకుండానే మేం చెప్పకోగలం. అది మాకు వదిలెయ్యండి!

చై: అయితే మీకే ఛార్జి వొప్పగించుకోండి!

పూ: వల్లకాదు, సీనియర్ యల్. టి. వుండగా వారు వప్పగించుకుంటే యెవరికి నామర్దా అంటారు?

మా: చిత్రం చిత్రం! మీ నిఘంటువులో యీనాటినించీ కొత్తపదాలు చేరుస్తున్నట్టున్నారు?

—వెంటనే సమాధినిష్ఠులయిన కొళయ్యగారి నుద్దేశించి వారికి వినబడాలన్నంత


విగనిగలాడు దీర్ఘ కుంతలాలు పెరుగుటకు



కేశవర్ధని ని
వాడండి.

తలలో దురదను, కురుపులను మాన్పండి. వెంట్రుకలు రాలుట ఆపండి. కేశాలను అకాలంలో నెరియనివ్వకండి.



నెరియటం ఆలశ్యం కానివ్వండి. నిగనిగలాడు పొడుగైన కుంతలాలు పొందండి.


కేశవర్ధని వాడి, మీ కేశ సౌందర్యశోభ ప్రదర్శించండి.

షాంపూ వాడి, కేశశుభ్రత, సువాసన పొందండి.

కేశవర్ధని రు. 14; షాంపూ రు. 14, పోస్టేజి అదనం. అన్నిచోట్లా లభించును.

కేశవర్ధని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు.

No 6.



"యెలుతురంతామేసి
యేరు నెమరేసింది"

ఫొటో : బి. అప్పారావు - మద్రాసు

# ★ బదిలీతో కదిలిన సత్యం ★

బిగ్గరగా యిలా అన్నాడు గోవిందం—"ఇంతకీ యిదంతా మన కంఠశోషేనా? వారు చెప్పేదేమైనా వున్నదా?" అని.

పరశు: అవునండోయ్, అసలు వారిని మర్చిపోయి మనలో మనం తన్నుకులాడు కుంటున్నాం.

శై: ఎవ్వరు చెప్పినా నే నడిగినదానికి ప్రత్యుత్తరం సక్రమంగా రాకపోతే యీ బాధ్యత పైన వేసుకు నేమాట సున్న—

"ఇంత చిన్నవిషయాని కిలా బిర్రబిగియడం నాకు నచ్చలేదు" అన్నాడు పూర్వాభాద్ర. ఎక్కౌంట్లు అడిగితే దానికంత తేలికగా తీసిపారెయ్యాలనుకుంటే యెవరికి వొళ్లు మండదు? ఆ కాకలోనే యిలా అందుకున్నాడు మారీచ—

మా: మీకు ఏనాడు ఏది నచ్చింది? అయినా అడ్డమైన లెక్కలూ వచ్చినా పైన వేసుకుని వివరాలు చెప్పమంటే అంత తతరబిత్తర లాడతారెందుకూ? కాకుల్ని కొట్టి గద్దలకు వేసినట్టు కుర్రకుంకలదగ్గర వసూలుచేసి జమా ఖర్చులు చెప్పమంటే జానెదేవ్ అంటారేం?

శత: సోదరుడు తొందరపడి మాట్లాడుతున్నాడు.

మా: తొందరమాటలు నావి కాదు, మీవి.

పరశు: ఇంతసేపట్నించీ మనం మల్లాగుల్లాలు పడుతున్నా వారు మాట్లాడకపోవడానికి కారణం?—ఈ మాట కచ్చగానే అడిగాడు—

మా: మరేముందిలే, చిత్తుకాయితాల బుట్టలో పడ్డ చెత్త బిల్లుల సంగతి అయి వుంటుంది—యీ మాటకు వెనకటి చరిత్ర కొంత వుండడంవల్ల కొందరు పకాలున నవ్వారు. శతభిషం ఉగ్రుడై మందలించబోయాడు.

శత: మీరంతా బాధ్యత అనేది తెల్సుకోకుండా కుర్రతనంగా మాట్లాడుతున్నారు. ఎవ్వరితో మాట్లాడుతున్నారో కూడా గుర్తించడంలేదు—

పరశు: తెల్సుకునే వున్నాం మహాశయా! తమ దయవల్ల ఇంకా మా కంత పైమరపు రాలేదు—అంటూ కాశయ్యగారివంక జూశాడు. ఇంక లాభం లేదనుకొన్నారో యేమో ఆయనా ఉపక్రమించారు—

కాశ: అయ్యా, నాదొక మనవివున్నది.

మా: వినుడు! వినుడు!!

కాశ: గౌరవసభ్యుడు నిజంగానే బాల్య చాపల్యంతో భాషిస్తున్నాడు. దీనిని వగులుకుని త్వరలో అభివృద్ధికి రాగలడని నా ఆశ.

గో: శతమానం భవతి శతాయుః.

కాశ: ఇందాకట్నించీ పరధ్యానంలో వుంటున్నందువల్ల మీ మాటలు అంతగా పట్టించుకోలేకపోయాను. అసలు విషయం—మైనులుగా రడిగిన లెక్కలసంగతి సబబైనదే అంటాను. కాని దానికింతకీ బాధ్యులెవరో మీరూ ఆలోచించాలి. నాకు అంతరంగికులైనటువంటి శతభిషం, పూర్వాభాద్రలగారలనే అందుకు నియమించాను. జమాఖర్చులు తయారుచేసి అట్టే పెట్టారు. ఇంకా చాలావరకూ వసూలు కావలసివున్నదని పూర్వాభాద్ర చెప్పినట్టు గుర్తు—ఇద్దరికీ మాట తభావతు రానే వచ్చింది, అది వారి సమాధిఫలితమో, లేక తగినంత ముందుజాగ్రత తీసుకోకపోవడం వల్లనో-ఏమైనా కప్పెట్టుకోక తప్పదుగా! పూర్వాభాద్ర ఆ మాటనే పునశ్చరణ చేసుకుంటున్నాడు.

పూర్వా: చాలా మొక్కుడండీ, యాభై రెండుంబావల.

పరశు: గొప్ప సత్యమిది, గొప్ప సత్యమిది తెలుసుకోండయా! తెలుసుకోండయా!!

శత: వేళాకోళాలకీ వెక్కిరింతలకీ ఇది బజారు మీటింగ్ కాదు భాయీ!

మా: చిత్రం, అర్థమౌతూనేవుందిగా, ఇరవయ్యో శతాబ్దపు ఇనపచదువుల మార్కెటింగ్, అని.

గో: తెలియక అడుగుతున్నాను, దేవర వారు ఆగ్రహించకండి! బల్లపైనున్న బిల్లుకాయితం బుట్టలో పడడం, దాని స్థానే మరొక సంఖ్యతో కొత్తజాబితా అవతరించడం యెలా సంభవించిందంటారు? అంటూ సత్యాన్ని సరాసరి బైటపెట్టించాలనే తలంపుతో సూటిగా అడిగాడు. అనంతరం కాశయ్యగారు మాట్లాడారు. కాని అది అడిగినదానికి సమాధానం మాత్రం కాదు—

కాశ: అవన్నీ పరిశీలనుకుని సమాధానపడవలసినవాణ్ణి నేను, నీకెందుకయ్యా యీ కంఠశోష? అయినా మనకిప్పుడు మాటల్తో పనేమిటి? చేతలు కావాలి!

పరశు: చేతులు కాలుతున్నై మహానుభావా, నీతుల చెట్లనించి ఆకులు తుంపుకు రండి!

కాశ: ఇంతకాలం కలిసి విడిపోతున్నందుకు నాకూ విచారంగానే వున్నది. కాని యేం జేస్తాం?—వారిలో వున్న విశేషమే అది. వారి ధోరణి వారిదే గాని యెదటివారి మాట విన్పించుకోరుగా!—

చై: నే నడిగినా లెక్కలు చూపకపోవడం నాయెడల పెద్ద అపచారంగానే వున్నది.

పరశు: లెక్కలు చెప్పకపోవడం ఇక్కడి వారి కొక ఆచారంగా ఉన్నట్టున్నది—అయితే యేదో వొక దృఢ నిశ్చయానికి రావాలి గనక ముందు వచ్చేసి తరవాత ఇలా అన్నారు చైనులుగారు—

చై: అది తేలనిదే నేను ఛార్జి వప్పగించుకోనే మాట సున్న.

గో: అసలు వారు అప్పగించే మాట సున్నా.

మా: ఈపళాన అప్పగిస్తే మనం విప్పుతామొక పన్నా — అనగానే శతభిషంతో యేదో జనాంతికంలో గొణిగి ప్రకాశంగా యిలా అన్నాడు కాళయ్యగారు—

కాళ: లేకపోతే ఆ వొచ్చే ఆయనకే హస్తగతం చేసిపోతాను.—వెంటనే ఆయనగారికి వంతపలికే బాధ్యత పైన వేసుకుని—

శత: కనక మన హెడ్‌మాష్టరుగారు నిష్క్రమిస్తున్నందుకు నే నెంతో హృదయ భారంతో వీడ్కోలిస్తున్నాను— అన్నాడు.

పూర్వా: మీరందరూ కూడా అలాగే అనుకుంటారని భావిస్తున్నాను.

పరశు: అందరి మాటా అలా వుంచమని విన్నవిస్తున్నాను—మాట చిన్నదే అయినా వ్యక్తిత్వం ప్రదర్శించాలని అన్నట్టున్నాడు.

గౌతముడు ఊరుకోక అంతం కాబోయే కథాభాగానికి బిందువును కూర్చినట్టుగా ఇలా అంటించాడు—

గౌ: పుస్తకాల ఎక్కౌంటులో సుస్తీ చేసినందుకు విలపిస్తున్నాను.

ఛై: ఇదంతా యిలాగే కొనసాగితే నేనూ మరొకచోటికి బదిలీ చేయించుకోక తప్పదని విన్నవిస్తున్నాను.

శత: ఇంకా మాట్లాడవలసిన అంశాలు లేవు కనక సభ ముగించాలని ప్రార్థిస్తున్నాను—అందుకు యెవ్వరూ వొప్పుకోకపోవడంవల్ల పరశురాం అసలు విషయంలోకి దిగాడు. మిగతా అందరూ తర్జన భర్జనల రూపంలో తుదివరకూ సంభాషణలు సాగించుకు పోతున్నారు.

పరశు: అసంపూర్తిగా ముగించి లేచి పోవడం సభామర్యాదకాదని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తున్నాను.

మారీ: అయిదువందలకు పైగా పుస్తకాల ఎక్కౌంటులో లాభం మిగిలివున్నా వార్షికోత్సవం విరమించడానికి కారణమేమిటో తెల్పమని నిగ్గదీస్తున్నాను.

చై: దాని వివరాలకోసమే నేనింతసేప క్షించీ అఘోరిస్తున్నాను.

పరశు: ఈ సంవత్సరం మిగులు నూటపాతిక మాత్రం వున్నదని, వార్షికోత్సవానికి కనీసం అయిదువందలయినా పైదాకా ఖర్చవుతుందంటున్నారు. ప్రస్తుతం చందాలకు బయల్దేరినా మనయెడల సానుభూతితో గ్రామత్యావచ్చే దేమీలేదని వార్షికోత్సవం విరమించామంటూ పెద్దలు చెప్పే కారణాలు, తేక కుంటిసాకులు ఎవ్వరినీ వొప్పించలేవంటాను. చేసిన ఖర్చులేవో లెక్క జూపకపోతే, ఇంటా బయటా కూడా చాలమందికి తిక్కరేగడం ఖాయమని హెచ్చరిస్తున్నాను—

గో: అసలు పిల్లలదగ్గర్నుంచి వసూలైన యీ మొత్తంలో మిగిలిన లాభంనించి వాళ్ళకేమైనా దక్కిందా? పెన్సిలు ముక్కైనా ప్రైజుగా కొనియిచ్చారా? ఇదికూడా రసీదుల్లేని వసూళ్ళల్లో కలిసి అజాపజా లేక అడుగున పడిపోవలసిందేనా?

పూర్వా: మీ రనుకుంటున్నదంతా వట్టి భ్రమ. గిట్టనివాళ్ళ దుష్ప్రచారం ఫలితమే. అందులో దమ్మిడీ యెవ్వరూ పంచుకోలేదని ఒట్టువేసుకు చెబుతున్నాను.

చై: అయినప్పుడు అకౌంట్లు చూపించడానికి యింత రాద్ధాంత మెందుకు? అదేదో నా మొహాన పారేస్తే ఛార్జి వొప్పగించుకుందునుగదా!

శత: పుస్తకాలకని వసూలు చేసినంత మాత్రాన నూటికి నూరుపాళ్లూ వారిచ్చిన పర్సంటేజిలో మిగులుతుం దనుకోవడం పొరపాటు. ఛార్జీలు, లగేజి, ఇవ్వన్నీ సరిజూసుకోవద్దూ? మిత్రుడు పూర్వాభాద్ర అన్నట్లు గిట్టనివాళ్ళు కొందరు — దీనిలో సంబంధంలేని అసంబంధంగాళ్లు కూడా - గోరంతలు కొండంతలు చేసి చెబుతూ వుంటారు.

పరశు: అయ్యా మీరన్న లగేజీలకే ఒకప్పుడు నూటపది ఖర్చైనదని బల్లమీద బిల్లు పెట్టి వ్యవహారం ఆలోచిస్తూ వుండడం కొందరు చూశారు. మొన్నాటికల్లా దానిని చింపి చిత్తుకాయితాల బుట్టలో వేసి - ఆ మొత్తానికే మరో అరవైయైదు అధికంగా కలిపి ఇంకొకటి తయారు చేయించడంలోని ఆంతర్యం ఏమైవుంటుందంటారు. మా కళ్లే మమ్మల్ని మోసం జేశాయంటారా?

మారీ: దమ్మిడీ అయినా పంచుకోలేదని దేవుడిపైన ఒట్టువేసుకు చెప్పినవారు దీనికేమంటారూ...

గో: మరేమంటారుతే "ప్రమాదో ధీమతామపి"— ఇక్కడికి రాబోయేవారెవ్వరో ముందుగానే తెల్సుకుని కొందరు వారి సానుభూతి సంపాదించడానికి కనీసం రెండురోజులలో ఉత్తరం వ్రాస్తున్నట్టు గాలిగాడి తాజావర్తమానం! ఇది నిజమే అయితే 'యింటిగుట్టు లంకకి చేటన్నట్టు, ఇక్కడి వివరాలన్నీ వారికి వ్రాయడం నకిలీ పరిపాలనకు వకాలత్తు యిప్పించుడామనేనా? మరేదైనా వున్నదంటారా?

మారీ: బోర్డువారు ఇక్కడికి వేస్తూ కిరీటంలేని రాజుగా వ్యవహరించమని తమ కాదేశించినటు వారే వొక సందర్భంలో తమ నోటితో ఘలోక్తిగా చెప్పుకున్నారు కూడా.

గో: అయితే మధ్య మనం నలిబలి అయిపోవడ మెందుకూ? మన పాత్ర లేమిటో కూడా నిర్ణయించుకోవడం ఉత్తమం కాదూ?

శత: మైకంనించి తేరుకున్నట్టు—సోదరులు పొరబడుతున్నారు. ఆయనకీ నాకూ దాదాపు పదేళ్ళ పరిచయం వున్నది. ఇక్కడ తగిన యేర్పాట్లు చెయ్యమని నాకు ముందుగా వ్రాశాడు. దానికి సమాధానం మాత్రమే నా వ్రాత.

కాళ: అబ్బా, ఉన్నట్టుండి యెంత దూరం పోతున్నారయ్యా? దేనికి, మనలో మనకీ లకలుకలు!

పరశు: అంతే లెండి. యూనిఫారంగా జరిగినదానికి వొక్కడు కాదంటే మాత్రం అయ్యేదేముంది? కాకపోతే నోరూరుకోక......

చై: అడుగుతూవుంటాను. ఇలాంటి సంస్థల్లో బాధ్యత వహించేకంటే యేదో వొక మారుమూల గ్రామం పోయి తగినంతలో పనిచూసుకుంటూ కృష్ణా, రామా అనుకోవడం మేలు.

గో: ఎక్కడికి పోయినా యింతే మహానుభావా! నా గడ్డిపరకంత అనుభవాన్ని పురస్కరించుకుని చెప్పగల్గిం దేమంటే, కొలిమిల్లేని యీ కార్ఖానాల్లో సమ్మెటపోటులూ సుత్తిదెబ్బలూ సర్వదా పరిపాటైపోయినయ్యని—

మారీ: బాగా అన్నావోయ్ భావకవీ! కాగాపోగా కితాబుల లెక్కలు ఏమి తేల్చినట్టు?

పరశు: సరిగా ఆన్సర్ వచ్చేదాకా మనం చెప్పిందే నిజమనుకుందాం.

చై: నాకూ అదే తోస్తున్నది.

పరశు: పైవారొచ్చి అడిగేదాకా పాతేస్తారు, ఆపైన నుయితీస్తారు. ఈలోగా మనకీ కొంత సామగ్రి పోగౌతుందిగా!

శత: ఎప్పటిలాగే యివ్వాళ కూడా గలభాచేసి, వారికింత నిరుత్సాహం కలిగించి కించపర్చినందుకు నేనెంతో విచారిస్తున్నాను.

పూర్వా: నేనూ చాలా పరితపిస్తున్నాను.

పరశు: పాత సమస్యలే పాతుకుపోయి వప్పుడు మనుషుల్లో కొత్తరకం తెలావొస్తయ్? యుగాలు గడచినా మనమింతే!

★